RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 330 పేజీలు - 04 వెల - 05/- ఆదివారం 11 ఆగష్టు 2024

# జగన్ ఎన్డీఏవైపా? ఇండియా కూటమివైపా.







ఆంధ్రప్రదేశ్
అమరావతి ఆగస్టు 10:
పులివెందుల ఎమ్మెల్యే జగన్ వరుసగా బెంగళూరుకు వెళ్తున్నారు. ఆయన ఎందుకు ఈ రాకపోకలు కొనసాగిస్తున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు. కానీ, తాజాగా ఆయన బెంగళూరు పర్యటన మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో బిగ్ డిబేట్ గా మారింది.గురువారం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంట్ లో ఇండియా కూటమి వాదనతో జతకలిపింది వైసీపీ. సరిగ్గా ఆరోజే జగన్ బెంగళూరు పర్యటన ఖరారు కావడం ఆసక్తికరంగా మారింది. ఇది అప్పటికప్పుడు ఫిక్స్ చేసుకున్న షెడ్యూలా అనే విషయంలో క్లారిటీ లేకపోయినా..ఇండియా కూటమి వైపు జగన్ అడుగులు వేస్తున్నారన్న ప్రచారం నేపథ్యంలో.. పార్లమెంట్ లో ఇండియా కూటమికి మద్దతుగా నిలవడం, ఆ తర్వాతే ఈ పర్యటన వివరాలు బయటకు రావడం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోంది.
ఇప్పటికే 40 రోజుల్లో నాలుగుసార్లు బెంగళూరు వెళ్ళిన జగన్ అక్కడ ఎవరిని కలుస్తున్నారు అనేది క్లారిటీ లేదు. ఈసారి మాత్రం కాంగ్రెస్ నేతలు కొంతమంది ఢిల్లీ నుంచి వచ్చి బెంగళూరులో జగన్ తో భేటీ అవుతారనే ప్రచారం ఊపందుకుంది. అన్ని అనుకున్నట్టు జరిగితే ఆ తర్వాత రాహుల్ గాంధీ కూడా జగన్ ను కలిసి ఇండియా కూటమిలో చేరాలని ఆహ్వానిస్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన ఈ బెంగళూరు పర్యటన ద్వారా అనేక ప్రశ్నలకు సమాధానం లభిస్తుంది అనే వాదనలు వినిపిస్తున్నాయి.
ప్రస్తుతం బీజేపీతో కలిసి కొనసాగాలనుకున్నా అదే కూటమిలో టీడీపీ ఉండటంతో వైసీపీకి ప్రాధాన్యత ఉండదు. మరోవైపు ఏ కూటమిలో చేరకుండా ఒంటరి రాజకీయం చేయడం భవిష్యత్ లో మరిన్ని సమస్యలను తెచ్చి పెడుతుందనేది జగన్ ఆలోచనగా కనిపిస్తోంది. ఈ కారణంగానే ఇండియా కూటమితో దోస్తీ చేయాలని జగన్ ఫిక్స్ అయ్యారని.. అందుకోసమే ఈ వరుస బెంగళూరు పర్యటనలు అంటున్నారు.



# ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.!

**-హోంమంత్రి వంగలపూడి అనిత.**

**-సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్.**

**-సైబర్ నేరాలు 24 శాతం వరకు పెరిగాయన్న అనిత.**

**-ప్రజలు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే మోసాలకు కారణమవుతుందని హెచ్చరిక**

ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 10:
లోన్ యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి కొంతమంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయన్నారు.నాలుగు నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1,730 కోట్ల సైబర్ నేరాలు జరిగాయన్నారు. నిత్యం వినియోగించే అనేక యాప్స్ ద్వారా భారీ మోసాలు జరుగుతున్నాయన్నారు. సోషల్ మీడియాకు, యాప్‌లకు ప్రజలు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతుందన్నారు. అందుకే మోసపూరిత యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పని చేయాలని సూచించారు

# జాగ్రత్తగా చదువుకో చంద్రబాబు..

**హెచ్చరించిన జగన్.!**



2లో

# గ్రామ సచివాలయాల పై కీలక నిర్ణయం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 10:
ఏపీలో వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయాల వ్యవస్థలో కీలక మార్పులు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే సచివాలయాల్లో సిబ్బందిని ప్రక్షాళన చేయడంతో పాటు ఎక్కువగా ఉన్న వారిని ఇతర ప్రభుత్వ శాఖల్లోకి పంపేందుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం..ఇప్పుడు మరికొన్ని మార్పులకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ముందుగా గ్రామ సచివాలయాల పేరును మార్చబోతున్నట్లు సమాచారం.గ్రామ సచివాలయాల పేరును ఇకపై గ్రామ సంక్షేమ కార్యాలయంగా మార్చనున్నట్లు తెలుస్తోంది. గ్రామ సంక్షేమ కార్యాలయంలో డీడీఓగా సంక్షేమ శాఖకు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. గ్రామ సంక్షేమ కార్యాలయంలో ద్వారానే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులగుర్తింపు, జాబితాను తయారు చేయాలని ఎటువంటి రాజకీయం ఒత్తిడి లేకుండా చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశంగా





తెలుస్తోంది.మరోవైపు గ్రామ పంచాయితీ కార్యాలయం, గ్రామ సంక్షేమ కార్యాలయం ప్రతి గ్రామంలో విడివిడిగా ఏర్పాటు చేయాలని నిర్దేశించనున్నారు. ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబర్ 30 లోపు చేసి అక్టోబర్ 2 నుండి గ్రామ సంక్షేమ కార్యాలయం నుండి ఇప్పుడు పని చేస్తున్న ఐదు మంది ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు సిబ్బంది ప్రక్షాళన ఎలాగో ఉండబోతోంది.



# కలవాలి సార్ : సునీతా కృష్ణన్... నో ప్రాబ్లమ్ అంటూ సీఎం చంద్రబాబు.!

2లో

**-చంద్రబాబును కలిసేందుకు సాధారణ మార్గాలు పనిచేయలేదన్న సునీతా.**

**-అందుకే సోషల్ మీడియా ద్వారా అపాయింట్ మెంట్ అడుగుతున్నానని వెల్లడి.**

**-మంగళవారం కలుద్దాం అంటూ సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు.**

# తెలంగాణ టీడీపీ పగ్గాలు.. నారా లోకేష్‌కా, బ్రాహ్మణికా.?

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ ఆగస్టు 10:
తెలంగాణ తెలుగు దేశం పార్టీ బాధ్యతలు నారా లోకేశ్‌కి అప్పగించే అవకాశం ఉందా? నారా బ్రాహ్మణిని వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తారా?' ఇదీ.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకి రిపోర్టర్లు అడిగినా ప్రశ్న. 'మీ ఆలోచనా విధానాలు చాలా ఫాస్ట్ ఉన్నాయి. మీ అంత వేగంగా మేం ఆలోచించడం లేదు. అక్కడైనా, ఇక్కడైనా తెలుగు జాతి బాగుండాలని కోరుకునే వ్యక్తి నేను' అని చంద్రబాబు స్పందించారు. ఈ కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ ఏపీకి పరిమితం అయింది. 2014 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో పోటీచేసి.. గ్రేటర్‌లో కీలక స్థానాలను కైవసం చేసుకున్న టీడీపీ, ఆ తర్వాత పక్కకు తప్పుకుంది.




మిగతా 2లో

# డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖకు.. గాంజా సమాచారమిస్తే గిఫ్ట్.!

**-గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుంది.**

**-రాష్ట్రస్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనుంది.-అసలైన కింగ్‌పిన్‌లను పట్టుకోని వారికి శిక్షపడేలా చేయడమే బాధ్యతగా పనిచేయనున్నాయి.**

2లో



# ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు.!

**-వచ్చే నెల 30వరకు భూ వివాదాలపై ప్రతి గ్రామంలోనూ సభలు.**

**-భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతోపాటు అన్ని రెవిన్యూ సమస్యలపై అర్జీల స్వీకరణ.**

**-ప్రతి అర్జీని అన్లైన్ చేసి తగిన పరిష్కారం చూపుతాం.**

**-మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి.**



అమరావతి: ఈనెల 15 నుండి వచ్చే నెల 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన లాంఛనంగా ప్రారంభయ్యే రెవిన్యూ సదస్సులను ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యల కారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేల కొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్ర నలుమూల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైసీపీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైసీపీ నేతలు భూ రికార్డులను తారు మారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా...చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం రోజు సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతోపాటు అన్ని రెవిన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి తాహశీల్దార్ తోపాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీల స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని అన్లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపైన విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియజేస్తామని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9 గంటలకే రెవిన్యూ సదస్సులు ప్రారంభమవుతాయని, ఏ గ్రామంలో ఎప్పుడు సదస్సులు నిర్వహిస్తారో ఈనెల 13వ తేదీ నాటికి షెడ్యూల్ రూపొందిస్తామని చెప్పారు. రెవిన్యూ సదస్సులపై గ్రామ గ్రామాన స్థానిక మీడియా, కరపత్రాలు, పోస్టర్లు ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు.

# జాగ్రత్తగా చదువుకో చంద్రబాబు..

## హెచ్చరించిన జగన్.!



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఆగస్టు 10:
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ దూకుడు పెంచుతున్నారు. ఓవైపు ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ..కూటమి ప్రభుత్వంపై విమర్శలకు పదునుపెట్టారు. తాజాగా హామీల అమలు గురించి ప్రశ్నిస్తూ.. ట్విట్టర్లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఎన్నికలప్పుడు ఈ రాష్ట్రం బాధ్యత తనది అని చంద్రబాబు అన్నారని.. పైపెచ్చు రాష్ట్రానికి రూ.14 లక్షల కోట్ల అప్పులున్నాయని, అయినా సంపద సృష్టిస్తానని, హామీలకు గ్యారెంటీ తనదే అని పదేపదే చెప్పారని గుర్తుచేశారు. తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం బాధ్యత ప్రజలదంటూ నైజాన్ని బయటపెట్టారని విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునే చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని.. ఇది పచ్చిమోసం కాదా..? అని జగన్ ప్రశ్నించారు.చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన తొలి క్షణం నుంచే ప్లేటు ఫిరాయించారని ఫైర్ అయ్యారు. ఖజానా ఖాళీ అయిపోయిందంటూ తప్పుడు శ్వేతపత్రాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. అప్పులకు వడ్డీలు కట్టాలని.. అవి కట్టడానికే డబ్బుల్లేవంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వలేదని.. రైతు భరోసాకింద ప్రతి రైతుకు రావాల్సిన రూ.20 వేలు రాలేదన్నారు.
ఫీజు రీఎయింబర్స్‌మెంట్, వసతి దీవెనా లేదు, సున్నావడ్డీ, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు, ప్రతి ఇంటికీ ఉద్యోగం లేదా రూ.3 వేల నిరుద్యోగ భృతి, మత్స్యకార భరోసా కింద రూ.20 వేలు ఏమైయ్యాయని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటింటికి పెన్షన్, రేషన్ నిలిచిపోయిందని.. వాలంటీర్లను మోసం చేశారని అన్నారు. విత్తనాల కోసం రైతులు క్యూలో నిలబడే పరిస్థితిని మళ్లీ తీసుకువచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ పూర్తిగా గాడితప్పిందన్న జగన్.. రెడ్‌బుక్ రాజ్యమేలుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం మూడు హత్యలు, ఆరు విధ్వంసాలుగా వర్ధిల్లుతోందంటూ సెటైర్లు వేశారు. మహిళలకు రక్షణే లేదని.. దిశ యాప్ అటకెక్కిందన్నారు. రెండున్నర నెలల్లోనే ప్రజలను ఇంతలా దగా చేస్తారా చంద్రబాబూ..? అని నిలదీశారు. ఎన్నికలకు ముందు రూ.14 లక్షల కోట్లమేర రాష్ట్రం అప్పులపాలైందని చెప్పారని.. ఇప్పుడు రూ.10 లక్షల కోట్లు అంటున్నారని అన్నారు.అయితే జూన్ 2024 నాటికి ఉన్న మొత్తం అప్పులు అక్షరాల రూ.7,48,612 కోట్లు అని.. ఇందులో 2019లో చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న అప్పులు రూ.4,08,170 కోట్లు అని లెక్కలు చెప్పారు. దీనిపైన ఉన్నవి మాత్రమే తమ హయంలో చేసిన అప్పులు అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు, ఆర్బీఐ నివేదికలు, కాగ్ లెక్కల్లాంటి ఆధారాలతో కూడిన సమగ్ర వివరాలు ఈ లింక్ https://bit.ly/4dkOKru లో ఉన్నాయని.. జాగ్రత్తగా చదువుకోవాలని చంద్రబాబుకు సూచించారు. ఇకనైనా రాష్ట్రంలో హత్యలు, విధ్వంసాలను ఆపేయాలని.. సూపర్ సిక్స్ సహా ఇచ్చిన హామీలను తు.చ. తప్పక అమలు చేయాలని హితవు పలికారు.

## డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖకు..

# గాంజా సమాచారమిస్తే గిఫ్ట్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 10:
మత్తుపదార్థాల స్మగ్లింగ్, సరఫరా తదితర అంశాల ఫిర్యాదుల కోసం వారం రోజుల్లోగా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులోకి తీసుకురానుంది.
గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయబోతుంది. రాష్ట్రస్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనుంది. ప్రాంతాల వారీ హాట్ స్పాట్‌లను గుర్తించడంతోపాటు వాటి మ్యాపింగ్, సరిహద్దుల్లో చెక్ పోస్టులు బలోపేతం చేయడం, అసలైన కింగ్‌పిన్‌లను పట్టుకోవడంతోపాటు వారికి శిక్షపడేలా చేయడం వంటి బాధ్యతల్ని ఈ ప్రత్యేక సంస్థలు తీసుకోనున్నాయి.
వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వీధివీధికీ వ్యాపించిన గంజాయి, డ్రగ్స్ కట్టడికి రాష్ట్ర పోలీసు శాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. దీని కోసం రాష్ట్ర స్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనుంది. మత్తుపదార్థాల స్మగ్లింగ్, సరఫరా, నిల్వ తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ కోసం ఈ వారం రోజుల్లోగా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులోకి తీసుకురానుంది. ఎవరైనా సరే గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన కీలక సమాచారమిస్తే వారికి నగదు బహుమానం ఇస్తారు. టీడీపీ పాలనలో 2014-18 మధ్య 2,948 కేసులు నమోదు కాగా, వైఎస్సార్సీపీ హయాంలో 2019-23 మధ్య 6,560 కేసులు నమోదయ్యాయి. 122 శాతం మేర గంజాయి, డ్రగ్స్ కేసులు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల ఆధారంగా డ్రగ్స్ కట్టడికి రానున్న వంద రోజుల్లో పోలీసు శాఖ పలు వ్యూహాలు అమలు చేయనుంది. దీని ద్వారా గంజాయి సాగు, సరఫరా, నిల్వ, వినియోగానికి సంబంధించిన కీలక హాట్‌స్పాట్‌ను జిల్లాల వారీగా మ్యాపింగ్ చేయనున్నారు. వాటి ఆధారంగా ఆయా ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగించి తనిఖీలు చేపట్టనున్నారు.
తొలుత సాగు లేకుండా చేస్తారు. ఆ తర్వాత సరఫరాను కట్టడి చేస్తారు. నిల్వ కేంద్రాలపై దాడులు చేస్తారు. విక్రయ, కొనుగోలుదారులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తారు. కేవలం గంజాయి, డ్రగ్స్ కట్టడి కోసమే ప్రత్యేకంగా పనిచేసేలా రాష్ట్ర స్థాయిలో ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఏర్పాటు చేయనున్నారు. జిల్లా స్థాయిలో అదనపు ఎస్పీ స్థాయి అధికారుల నేతృత్వంలో నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ బృందాలను పెట్టనున్నారు. వీటికి అనుబంధంగా యాంటీ డ్రగ్ స్క్వాడ్స్ పనిచేయనున్నాయి. ముందస్తు సమాచారాన్ని సేకరించి గంజాయి, డ్రగ్స్ స్థావరాలపై దాడులు చేయడం వీటి ప్రధాన విధి.ఇప్పటివరకూ నమోదు చేస్తున్న గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఎక్కువ శాతం కొరియర్లనే నిందితులుగా చేరుస్తున్నారు. దీంతో అమాయక గిరిజనులే బలైపోతున్నారు. అసలు కింగ్‌పిన్‌లను పట్టుకునేలా దర్యాప్తు సాగించట్లేదు. ఇకపై ప్రతి కేసులో పట్టుబడ్డ వారిని వెనక నుంచి నడిపిస్తున్నది ఎవరు? వారి వెనక ఉన్నది ఎవరు అనే లింక్ వెలికితీసి దాడులు చేపట్టనున్నారు. వారి ఆస్తులనూ జప్తు చేయనున్నారు. ప్రస్తుతం ఏవోబీ నుంచే కాకుండా ఒడిశా రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున గంజాయి ఏపీలోకి వస్తోంది.
దీన్ని కట్టడి చేసేందుకు సరిహద్దు చెక్‌పోస్టులను బలోపేతం చేయనున్నారు. ఫేషియల్ రికగ్నేషన్, ఆటోమేటిక్ నంబర్ డిటెక్షన్ వ్యవస్థలతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. గంజాయి, డ్రగ్స్ స్మగ్లర్లు, సరఫరాదారులు, కింగ్‌పిన్‌లకు శిక్షలు పడేలా చేయాలంటే కేసు నమోదు నుంచి సాంకేతిక ఆధారాల సమర్పణ వరకూ ప్రతి దశలోనూ ఆయా చట్టాలపై సిబ్బందికి సమగ్ర అవగాహన ఉండాలి. దీని కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# కలవాలి సార్ :సునీతా కృష్ణన్...

## నో ప్రాబ్లమ్ అంటూ సీఎం చంద్రబాబు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 10:
సాధారణంగా పెద్ద పదవుల్లో ఉండే నేతలను కలవాలంటే, ముందుగా వారి సిబ్బందిని కలిసి అపాయింట్ మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే, ప్రముఖ సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు సోషల్ మీడియాను ఉపయోగించుకున్నారు. ఓ ట్వీట్ ద్వారా చంద్రబాబు అపాయింట్ మెంట్ కోరారు.
“చంద్రబాబు సర్... ఇలా సంప్రదాయ విరుద్ధ మార్గంలో మీ అపాయింట్ మెంట్ కోరుతున్నాను. మీరు బిజీగా ఉంటారని నాకు తెలుసు. వచ్చే వారం నాకోసం 10 నిమిషాల విలువైన సమయాన్ని కేటాయించగలరా? రెండు ముఖ్యమైన ప్రతిపాదనలను మీ ముందు ఉంచాలనుకుంటున్నాను. మిమ్మల్ని కలిసేందుకు గత కొన్ని రోజులుగా సాధారణ మార్గాల్లో ప్రయత్నించాను కానీ, ఆ ప్రయత్నాలు ఏమంత సఫలం కాలేదు. అందుకే ఇలా సోషల్ మీడియా ద్వారా మీ అపాయింట్ మెంట్ అడుగుతున్నాను... క్షమించండి” అంటూ సునీతా కృష్ణన్ పేర్కొన్నారు.
సునీతా కృష్ణన్... అమ్మాయిల అక్రమ రవాణా మాఫియాలకు ఎదురొడ్డి పోరాడి, వందల సంఖ్యలో అమ్మాయిలకు స్వేచ్ఛ ప్రసాదించారు. ప్రజ్వల ఫౌండేషన్ ఏర్పాటు చేసి, అభాగ్యులైన మహిళలకు ఆశ్రయం, ఉపాధి కల్పిస్తున్నారు. కాగా, సునీతా కృష్ణన్ ట్వీట్ పట్ల ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. “నో ప్రాబ్లమ్ సునీత గారూ... మనం మంగళవారం కలుద్దాం. ఆగస్టు 13వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు భేటీ అవుదాం. మా బృందం మిమ్మల్ని సంప్రదిస్తుంది. పాలనను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి మేం ఎంతో కృషి చేస్తున్నాం. అంతేకాదు, మా అపాయింట్ మెంట్ వ్యవస్థలను మెరుగుపర్చడానికి ఏం చేయగలమో కూడా ఆలోచిస్తాం” అని చంద్రబాబు ఓ ట్వీట్ ద్వారా బదులిచ్చారు.

# బాలినేని అభ్యర్ధనకు ఈసి ఓకే..

## ఒంగోలులో ఉత్కంఠత.!



ఆంధ్ర ప్రగతి ఒంగోలు ఆగస్టు 10:
ఈవిఎంల పనితనంపై కొన్ని నెలలుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, నిపుణులు పలువిధాలుగా ఈ అంశంపై స్పందించారు. అంతర్జాతీయంగా కూడా ఈ అంశం చర్చకు దారితీసింది. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని కొందరు క్లారిటీ ఇచ్చారు. అందుకే కొన్ని దేశాల్లో వాటిని బహిష్కరించినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల సమయంలో పోలింగ్ సందర్భంగా ఉపయోగించిన ఈవీఎంల పైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. వాటిని నివృత్తి చేయాని కోరుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. ఒంగోలు నియోజక వర్గంలో పోలింగ్ నాడు ఉపయోగించిన ఈవీఎంలను రీ వెరిఫికేషన్ చేయాలని ఆయన కోరారు.
బాలినేని అభ్యర్థనకు ఈసీ ఓకే చెప్పింది. ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు బాలినేని శ్రీనివాస్ రెడ్డి కోరిన విధంగా ఈవీఎంల పునః పరిశీలన చేయనున్నారు. ఒంగోలు నియోజకవర్గానికి సంబంధించి 12 పోలింగ్ కేంద్రాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన బాలినేని అక్కడ ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తూ రీ వెరిఫికేషన్ చేయాలని 5, 66,400 రూపాయలు జూన్ 10వ తేదీన చెల్లించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు బెల్ ఇంజనీర్లతో డమ్మీ బ్యాలెట్లు ఏర్పాటు చేసి బాలినేని శ్రీనివాస్ రెడ్డి కోరిన విధంగా 12 పోలింగ్ బూత్‌లలో రీ వెరిఫికేషన్ చేయించనున్నారు.
తనకు పూర్తిగా మెజారిటీ వస్తుందని భావించిన పోలింగ్ బూతులలో తక్కువ ఓట్లు రావడంతో బాలినేనికి అనుమానం వచ్చింది. ఇక ఈ రీ వెరిఫికేషన్ కోసం అచ్చం ఓటర్లతో ఓట్లు వేయించిన ప్రాసెస్ ను డమ్మీగా చేయిస్తారు. ఆ పోలింగ్ బూత్ లలో ఓటర్లతో రీ వెరిఫికేషన్ పోలింగ్ ఆయా పోలింగ్ బూత్ లో వాడిన ఈవీఎంలను వివి ప్యాట్లను తెప్పించి సాధారణ పోలింగ్ మాదిరిగానే ఓటర్ల చేత ఓట్లు వేయిస్తారు. అభ్యర్థుల సమక్షంలోనే ఇలా చేస్తారు. ఓటు వేశాక అదే గుర్తుపైన నమోదవుతుందా లేదా వేరే పార్టీ గుర్తుపై నమోదవుతుందా అనేది అక్కడే పరిశీలిస్తారు.
ఇక ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నారు. బెల్ కంపెనీకి చెందిన నిపుణుల సమక్షంలో ఈ ప్రక్రియ జరుగుతుందని 19వ తేదీ నుంచి రోజుకు రెండు బూత్ లలో ఓటర్లతో ఓట్లు వేయించి రీ వెరిఫికేషన్ పోలింగ్ చేస్తారని చెబుతున్నారు. మొత్తం 12 బూత్ లలో రీ వెరిఫికేషన్ జరుగనుంది.దీంతో ఒంగోలు వ్యాప్తంగా ఉత్కంఠ కొనసాగుతోంది.
ఈ ప్రక్రియతో ఈవీఎంలపై ఉన్న అనుమానాలుఏ తొలగిపోతాయని ఈసీ అంటుండగా హ్యాకింగ్ విషయంపై క్లారిటీ వస్తుందని వైసీపీ నేతలు చెప్తున్నారు. ఒకవేళ ఈవీఎంలు హ్యాకింగ్‌కు గురయ్యాయని తేలితే ఏపీలో ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయి. ఈవిఎంలపై రాష్ట్రమంతటా రీవెరిఫికేషన్ చేయాలనే డిమాండ్ పెరుగుతుంది. అదే జరిగితే మధ్యంతర ఎన్నికలు రావొచ్చనే అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు విశ్లేషకులు.

## తెలంగాణ టీడీపీ పగ్గాలు..

# నారా లోకేష్‌కా, బ్రాహ్మణికా.?

*(మొదటి పేజి తరువాయి)*



ఇప్పటికీ తెలంగాణలో టీడీపీకి బలమైన క్యాడర్ ఉండేలా చేసింది. ఏపీలో కూడా ఓడిపోవడంతో పార్టీ అధ్యక్ష బాధ్యతలను బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అప్పగించారు. అయితే 2024 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయొద్దని టీడీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. అలా వరుసగా పార్టీ అధ్యక్షులే ఇతర పార్టీల్లోకి జంప్ కావడంతో క్యాడర్ మరింత డీలా పడింది.ఏపీలో అయిదేళ్ల అరాచకపాలనను అంతమొందిస్తూ.. టీడీపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టింది. ఇక తెలంగాణపైనా ఫోకస్ పెడతామన్న చంద్రబాబు.. అందుకు తగినట్లే అడుగులు వేస్తున్నారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కి వచ్చిన ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. టీటీడీపీలో పాత కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయించారు. పార్లమెంట్, అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా ఉన్న కమిటీలను రద్దు చేశారు. ఏపీ, తెలంగాణలలో ఒకేసారి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. కమిటీల ఏర్పాటు అనంతరం టీటీడీపీ అధ్యక్షుడిని ప్రకటిస్తారని సమాచారం. అయితే తెలంగాణలోనూ పునర్వైభవం సాధించాలని చూస్తున్న టీడీపీ ఈసారి పెద్ద నేతలనే రంగంలోకి దింపాలని చూస్తోంది. టీటీడీపీ అధ్యక్ష బాధ్యతలను నారా బ్రాహ్మణి లేదంటే నారా లోకేష్‌కి ఇస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని రిపోర్టర్లు ప్రశ్నించగా.. బాబు కూడా నవ్వుతూ సమాధానమిచ్చారు. చంద్రబాబే రంగంలోకి దిగడంతో తెలంగాణలో టీడీపీకి పునర్వైభవం రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ తెలుగు తమ్ముళ్లు.

# పింఛన్ల పంపిణీ తప్ప మిగతా 5 పథకాలు అమలు కావడం లేదు.

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 10:
రాష్ట్రంలో మేము అధికారంలోకి వస్తే సూపర్ 6 పథకాలు అమలు చేస్తామని, టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా ప్రజలకు వాగ్దానం చేసిందని, అవి నమ్మి ప్రజలు ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా, సామాజిక పింఛన్ల పంపిణీ తప్ప, మిగతా ఐదు పథకాలు ఇంకా అమలు కావడం లేదని సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ అన్నారు. యువతకు సంబంధించి నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి, తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15,000 రూపాయలు, రైతులకు సంబంధించి ప్రతి రైతుకు ఏట 20,000 రూపాయలు ఆర్థిక సాయం , ప్రతి మహిళకు నెలకు 1500 (19 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వరకు) ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ వంటి పథకాలను హామీ ఇచ్చారని అన్నారు. ఖజానా చూస్తే ఖాళీగా ఉందని, ప్రభుత్వం శ్వేత పత్రం పేరుతో, సాగు పత్రాలు విడుదల చేసి పలాయన వాదం పాటిస్తుందని అన్నారు. ఖజానా ఖాళీగా ఉండేది, రాష్ట్రం అప్పులు కుప్ప అయిన విషయం తెలిసే టిడిపి కూటమి సూపర్ సిక్స్ పథకాలను హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ పథకాలను తప్పించుకోవడం కుదరదని, కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.

## మహానంది క్షేత్రంలో భక్తుల సందడి.



ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు10:
ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో భక్తులతో సందడి నెలకొంది. తెల్లవారుజామునే పలు ప్రాంతాలకు చెందిన భక్తులే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన, పూజలు నిర్వహించుకున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అనంతరం వినాయక, గరుడనంది, కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు. క్షేత్ర పరిసరాలు భక్తుల రద్దీతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది.

## వక్ఫ్ సవరణ బిల్లుపై జగన్ నిర్ణయం హర్షణీయం : ముస్లిం ఫెడరేషన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు10:
దశాబ్దాల కాలం నాటి ఉన్న వక్ఫ్ చట్టాన్ని భగ్నం చేసేందుకు బీజేపీ కూటమి ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టింది దాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ పంపడంలో జరిగిందని ఇందులో వైస్సార్సీపీ కూడా భాగస్వామ్యం కావడం హర్శించదగ్గ విషయం ముస్లిం ఫెడరేషన్ నాయకులు మహబూబ్ బాషా సుహైల్ రానా జుబేర్ పుణ పేర్కొన్నారు. కేవలం మత రాజకీయాలపై ఆధారపడి బీజేపీ ముస్లింలకు చేస్తున్న అన్యాయాన్ని టీడీపీ జనసేన వత్తాసు పలకడం సబబు కాదన్నారు. ఎమ్. హెచ్. పి. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లా ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన పార్టీలను నమ్మి ఓట్లు వేసినందుకు వక్ఫ్ చట్టం సవరణ రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముస్లిం సమాజానికి రిటన్ గిఫ్ట్ ఇచ్చి రుణం తీర్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ జనసేన లో ఉన్న ముస్లిం నాయకులు కూడా ఈ విషయాన్ని గ్రహించి ఖండించాలన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును పార్లమెంట్ లో అడ్డుకుని వ్యతిరేకించిన ఇండియా కూటమి ఎంపీలకు ఎం. ఐ. ఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ముఖ్యంగా వైస్సార్సీపీ ఎంపీలకు ముస్లిం సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేక్రమంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీలో తీవ్రంగా వ్యతిరేకించి బిల్లు రద్దు అయ్యే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# వజ్రం దొరికేనా... అదృష్టం వరించేనా.?

**ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 10:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని నల్లమల్ల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతంలో వజ్రాల అన్వేషణకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. ప్రకాశం, కర్నూలు, నెల్లూరు, విజయవాడ, నంద్యాల పలు జిల్లాలకు చెందిన ప్రజలు వచ్చి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కురవడంతో,ఈ ప్రాంతంలో వజ్రాలు దొరుకుతాయని




ప్రజలు పలు జిల్లాల నుండి వచ్చి వారిఅదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక్కడ ఎన్నో సంవత్సరాలుగా తొలకరి జల్లులు కురిసినప్పుడు, ఈ ప్రాంతంలో వజ్రాలుదొరుకుతాయని, ప్రతినిత్యం ప్రజలు నలుమూల ప్రాంతాల నుండి వచ్చి వారి అదృష్టాన్నిపరీక్షించుకుంటున్నారు. వర్షం పడగానే ఏదో ఒక వజ్రం దొరుకుతుందని, దాంతో లక్షధికారులు కావొచ్చనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి తరలివచ్చి, వజ్రాల అన్వేషణలో నిమగ్నమయ్యారు.

# నంద్యాల జిల్లాలోని పలు విభాగాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 10:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లాలోని ఫ్యాక్షని జోన్, స్పెషల్ బ్రాంచ్, సీసీ కెమెరాల నిర్వహణ మొదలగు విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు వారి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాలు అక్కడ వర్గ, రాజకీయ కక్షలు, నెలకొనే ఉద్రిక్త పరిస్థితులు, అక్కడక్కడ జరిగే ఘర్షణలు ,గొడవలు, అల్లర్లు మొదలగు వాటి గురించి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు జిల్లాలో ఎక్కడ వర్గ పోరాటాలు, రాజకీయ కక్షలు, ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోకుండా నిరంతరం ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా ఏర్పాటు చేసుకోవాలని , అవాంఛనీయ సంఘటనలు జరగకముందే వాటిని పసిగట్టే విధంగా చర్యలు చేసుకోవాలని




అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని స్పెషల్ బ్రాంచ్ అధికారులతో కూడా సమీక్ష నిర్వహించారు స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు వారి సిబ్బంది ఎప్పటికప్పుడు జిల్లాలో జరిగే సమాచారం తనకు అందించాలని , విధులలో అలసత్వం ప్రదర్శించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు.
నంద్యాల పట్టణం ముఖ్యమైన కూడళ్ళు, సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అని మరియు ఎన్ని వర్కింగ్ కండిషన్ లోఉన్నాయని అడిగి తెలుసుకుని సీసీ కెమెరాల ప్రాముఖ్యత, నేర నియంత్రణ లోను మరియు సాక్షదారాలలో వీటి ప్రాముఖ్యతను తెలియజేసి నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.
మీకు అప్పగించిన విధులలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, విధులలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్, ఇన్స్పెక్టర్ రవీంద్ర, ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ వంశీధర్, మరికొందరు పోలీస్ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళ ఆసియాను వేధిస్తున్న

# పద్మావతిపై చర్యలు తీసుకోవాలి

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 10:
మైనార్టీ మహిళ ఆసియాను వేధిస్తున్నటువంటి పద్మావతి పై చర్యలు చేపట్టాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి డిమాండ్ చేశారు. విలేకరి అంటూ, మహిళా నాయకురాలు అంటూ మహిళలను వేధించడం ఏంటని నంది విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మావతి పద్ధతి మార్చుకోకపోతే మహిళలు ఏకమై తగిన గుణపాఠం నేర్పుతారని ఆమె హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే ఆసియా భర్త హుస్సేన్ ఎమ్మిగనూరు పట్టణ జూనియర్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ కోర్టులో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా హుస్సేన్ తో పరిచయం ఏర్పరచుకొన్న పద్మావతి అతనితో చనువుగా తిరుగుతూ స్నేహంగా ఉంటూ వచ్చింది. పద్మావతి చేసిన వాట్సాప్ మేసేజ్ లు, వారు తీసుకున్న ఫోటోలు వారిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని తెలుపుతుందని ఆమె అన్నారు. హోంగార్డు హుస్సేన్ ను అన్నయ్యగా భావించానని ఈ రోజు తన వెంటపడుతున్నాడని, తనపై హత్యాయత్నం చేయాడానికి ప్రయత్నించాడని



పద్మావతి తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసు బనాయించి హోంగార్డు హుస్సేన్ ను సస్పెండ్ చేయించడం జరిగిందని ఆమె తెలిపారు. తన భర్త ఉద్యోగం పోవడం వలన పిల్లల స్కూల్ ఫీజులు కట్టుకోలేక, ఇంటి బాడుగ కట్టుకోలేక, ఇల్లు గడవక ఆసియా బాధపడుతుందని ఆమె అన్నారు. పద్మావతితో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రయత్నించిన మధ్యవర్తులపై కూడా కేసు పెట్టడం చూస్తే పద్మావతి అహంకారపూరిత ధోరణి ఏంటో తెలుస్తోందని ఆమె తెలిపారు. ఆసియా చేసే న్యాయ పోరాటానికి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక అండగా వుంటుందని ఆమె తెలిపారు. అనంతరం బాధితురాలు ఆసియా మాట్లాడుతూ తన భర్తతో పద్మావతి స్నేహంగా తిరిగి ఈరోజు తప్పుడు కేసులు పెట్టి కుటుంబాన్ని వేధించడం ఎంతవరకు సరియైనది అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మావతి పెట్టిన తప్పుడు కేసుపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని ఆసియా వేడుకున్నది.

# కేసీ కెనాల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలవెత్తు సాక్ష్యం..!

**-పొంచి ఉన్న ప్రమాదం.. ఆదమరిస్తే అనంత లోకాలకే.**

**ఉధృతంగా ప్రవహిస్తున్న కేసీ కెనాల్.**




**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 10:**

కేసీ కెనాల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలవెత్తు నిదర్శనం బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఈర్ణ పాడు గ్రామ సమీపంలో గల కేసీ కెనాల్ వంతెన. కెసి కెనాల్ వంతెన పై రెండు వైపులా రక్షణ గోడలు ఉండేవి. కానీ చాలా సంవత్సరాల నుండి ఒకవైపు రక్షణ గోడ కూలిపోయిన ఇంతవరకు కేసీ కెనాల్ అధికారులకు కనబడ లేదంటే వారి అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం కేసీ కెనాల్ 10 అడుగుల లోతుధృతంగా ప్రవహిస్తుంది. ఈ వంతెన దాటే సమయంలోరక్షణ కూడా లేకపోవడంతో ఆదమరిస్తే వాహనదారులు కేసీ కెనాల్ లో పడవలసిందే. ఇప్పటికే చాలా వాహనాలు అదుపుతప్పి కేసి కెనాల్ లో పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గత వారం కూడా ద్విచక్ర వాహనం అదుపుతప్పి వాహనదారులు కేసు కెనాల్ లో పడిపోయారు. అదృష్టవశాత్తు వారికి ఈత రావడంతో ఎలాగో ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడే పొలాల్లో పనిచేస్తున్న కొందరు ద్విచక్ర వాహనాన్ని ఒడ్డుకు చేర్చారు. వంతెన పై ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రమాదాలకు నిలయంగా ఈర్నపాడు సమీపంలో గల కేసి కెనాల్ వంతెన ఉండడం భయభ్రాంతులను చేస్తుంది. ఇక రాత్రి వేళల్లో ఆదమరిస్తే అనంత లోకాలకు వెళ్లాల్సిందే. ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు చేపట్టాలి. కానీ అధికారులు కూడా చూసి కూడా పట్టించుకోవడం లేదంటే ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదా అన్న ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి ఈ వంతెన పై రక్షణ కూడా నిర్మాణం చేపట్టి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలనికోరుతున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మాతృభూమికి కళారాధన నృత్యార్చన






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 10: కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మాతృ భూమికి కళార్చన లో భాగంగా శనివారం స్థానిక టౌన్ హాల్ లో సబ్ జూనియర్,జూనియర్,సీనియర్ విభాగాలలో శాస్త్రీయ,జానపద సోలో, బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. ఈ నృత్య పోటీలను కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు, సాహితీవేత్త రమణమూర్తి, ఉపాధ్యాయులు శేషఫణి పాల్గొన్నారు. ఈ పోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయ నిర్ణేత గా వ్యవహరించారు. వందమంది పైగా నంద్యాల,ఆదోని ,కర్నూలు,అనంతపూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బాలల శాస్త్రీయ నృత్యాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. సాంప్రదాయ శాస్త్రీయ నృత్య దుస్తులలో కూచిపూడి,భరతనాట్యం రీతులలో, చక్కటి హావభావాలతో, ముద్రలతో నృత్యాలు ప్రదర్శించి విశేష ప్రతిభ కనబరిచారు.ఆకట్టుకున్న ఏకపాత్రాభినయాలు, మిమిక్రీఈ పోటీలకు నంది నాటక నటులు డిసిపి శర్మ వివి శివరామిరెడ్డి న్యాయ నిర్నేతలుగా వ్యవహరించారు. ఈ పోటీలను కళారాధన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ , మజీద్, హర్ష కిషోర్ పర్యవేక్షించారు.ఆది వారం ఆధునిక, దేశభక్తి బృంద నృత్య పోటీలు ఉంటాయి. మున్సిపల్ టౌన్ హాల్లో ఆదివారం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో ఆధునిక సోలో, బృంద నృత్యాలు ,సాయంత్రం దేశభక్తి బృంద నృత్య పోటీలు ఉంటాయి.కళాభిమానులు ఈ నృత్య ప్రదర్శనలు తిలకించవలసిందిగా ఆహ్వానిస్తున్నాం.

# శ్రీను.. వాణి.. మధ్యలో మాధురి.!







ఆంధ్ర ప్రగతి శ్రీకాకుళం ఆగస్టు 10: ఏమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్.. అతని భార్య వాణి మధ్య ఫైట్ పీక్‌కి చేరింది. ఇద్దరి మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్‌తనను చంపేందుకు ప్రయత్నించారంటూ దువ్వాడ శ్రీనివాస్ ఆరోపించారు. ఆయన చేసిన ఆరోపణలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు వాణి. ఇద్దరి మధ్య జరిగిన హాట్ అండ్ హీట్ డైలాగ్ వార్ కొనసాగుతోంది.. ఈ క్రమంలో దువ్వాడ వాణిపై ఎమ్మెల్సీ శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాణి, ఆమె అనుచరులను అరెస్ట్ చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వాణి తన అనుచరులతో కలసి.. తన మీద హత్యాయత్నానికి ప్రయత్నించిందని తెలిపారు. వాణిని అరెస్ట్ చేసి తనకు రక్షణ కల్పించాలని కోరారు.

దువ్వాడ ఇంట్లో దుమారానికి ఈమె సెంటర్ పాయింట్‌గా దివ్వెల మాధురి మారారు.. దివ్వెల మాధురిపై ఘాటైన ఆరోపణలు చేశారు దువ్వాడ వాణి. తన భర్తను మాధురి ట్రాప్ చేసిందంటూ ఆమె కేరెక్టర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. వాణి ఆరోపణలకు అంతే దీటుగా కౌంటర్ ఇచ్చారు దివ్వెల మాధురి. వాణి తన స్వార్థం కోసం తమపై నిందలు వేశారంటోంది మాధురి. దీంతో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందామనుకున్నామని తెలిపారు. అలాంటి సమయంలో దువ్వాడ శ్రీను తనకు అండగా నిలిచారని.. ఓ ఫ్రెండ్‌లా, కేర్‌టేకర్‌గా దువ్వాడ శ్రీను తనతో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం దువ్వాడ శ్రీను, తాను కలిసే ఉంటున్నామని మాధురి వివరించారు.

అయితే.. దువ్వాడ ఇంట్లో గొడవ నడుస్తున్న టైంలో ఈ వివాదంలో కీలకంగా ఉన్న మాధురి ఇన్‌స్టా రీల్స్.. ఆసక్తికరంగా మారాయి. సాంగ్స్‌కి డ్యాన్స్ చేస్తూ వీడియోస్ చేస్తుంటారు మాధురి. యువతి, యువకులతో కలిసి ఈవెంట్స్ చేస్తుంటారు. నడుస్తోంది. ఈ క్రమంలో దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ కథా చిత్రమ్‌లో ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు వెలుగుచూస్తున్నాయి.

# క్రీమీలేయర్ సాకుతో కోటాలో కోతలకుకుట్ర




లక్నో : న్యూఢిల్లీ ఆంధ్ర ప్రగతి ఆగస్టు 10: క్రీమీలేయర్ విషయా న్ని ప్రాతిపదికగా చేసుకుని ఎస్‌సి/ ఎస్‌టిలకు రిజర్వేషన్ల కోటాలో కోతలు విధిస్తామంటే కుదరదని కాంగ్రెస్ నేత మల్లిఖార్జు న ఖర్గే స్పష్టం చేశారు. చిత్తశుద్ధి ఉంటే కేం ద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పు ను పార్లమెంట్ ద్వారా చెల్లనేరకుండా చే యాల్సిన నైతిక బాధ్యత ఉందని, అది జరగలేదని ఖర్గే విమర్శించారు. కోటాకు ని యంత్రణలు వంటి ఆలోచన ఏదైనా ఉం టే అది గర్హనీయం అవుతుందని విమర్శించారు. క్రీమీలేయర్‌ను వర్తింపచేయాలనే విధంగా వెలువడ్డ ఇటీవలి సుప్రీంకోర్టు తీ ర్పు చెల్లనేరకుండా ఇటీవలి సెషన్‌లో ప్ర భుత్వం బిల్లు తీసుకురావాలి.అయితే మో డీ ప్రభుత్వం ఈ పని చేయలేదన్నారు. సు ప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన ఎస్‌సి, ఎస్‌టి ఉప వర్గీకరణ సంబంధిత క్రీమీలేయర్ ప్రస్తావన నేపథ్యంలో ఖర్గే శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఈ పనిచేయకుండా, కీలక విషయాన్ని దాటేసిందనిమండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పులోని అంశాలను ప్రస్తావిస్తూ ,క్రీమీలేయర్ విషయాన్ని ప్రస్తావించడం ద్వారా ఏ వర్గానికి మేలు చేయదల్చుకున్నారని , ఇది న్యాయమూర్తుల పట్ల తన ధర్మసందేహం అని వ్యాఖ్యానించారు. ఓ వైపు ఇంతకాలం అంటరాని వాళ్లుగా సమాజంలో వెలివేయబడినట్లుగా ఉన్న వారిని కాదంటూ , వేలాది సంవత్సరాలుగా పలు రకాల మన్ననలు పొందిన వారి పక్షాన తీర్పు వెలువడినట్లుగా ఉందని , వారి హక్కులు వీరికి కల్పించే దిశలో అడుగులు వేసినట్లు ఉందని విమర్శించారు. అంటరానితనం ఉన్నంత కాలం, రిజర్వేషన్లు ఉండాల్సిందే. వీటి కోసం తాము పాటుపడుతామని, పోరాడుతామని తెలిపిన ఖర్గే , రిజర్వేషన్ల విషయంలో బిజెపి డ్రామా అడుతోందని, మోడీ ప్రభుత్వానికి రిజర్వేషన్లకు చరమవాక్యం పలుకాలనేదే ఆలోచన అని, ఇందుకు సాకులు వెతుక్కుంటూ వచ్చిందని, ఇప్పుడు ఈ సుప్రీంకోర్టు తీర్పు ఈ అధికార పక్షానికి ఆలంబన అయిందని ఖర్గే విమర్శించారు. ప్రభుత్వ వైఖరిని సహించేది లేదని, రిజర్వేషన్ల కోటాను పరిరక్షిస్తామని ప్రకటించారు. తీర్పునకు గుర్తింపు దక్కకుండా , ఇది వీగిపోయేలా జనమంతా చురుగ్గా సంఘటితంగా వ్యవహరించాల్సి ఉందని పిలుపు నిచ్చారు. మరో మారు రిజర్వేషన్ల విషయం ఏ వేదికపైనా ప్రస్తావ-నకు రాకుండా యధాతథ స్థితి కొనసాగేలా చూడాల్సి ఉందన్నారు.దేశంలో రిజర్వేషన్ల కోటాలోని ప్రస్తుత కీలక అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని బిఎస్‌పి అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు. ఎస్‌సిల వర్గీకరణ, ఉపవర్గీకరణ , క్రీమీలేయర్ ప్రస్తావనకు తాము వ్యతిరేకం అని ఆమె స్పష్టం చేశారు. ఎస్‌సి/ఎస్‌టి ఉప వర్గీకరణ రాష్ట్రాలు చేయవచ్చునని, ఇందుకు రాష్ట్రాలు విధివిధానాలను రూపొందించుకోవచ్చునని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలోనే మాయావతి ఈ తీర్పులోని అంతర్గత , చెప్పిచెప్పకుండా నిక్షిప్తంగా ఉన్న పలు విషయాలను ప్రస్తావించారు. తీర్పులో విస్తృత ధర్మాసనం ఉప వర్గీకరణల దశలో క్రీమీలేయర్ విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.మారుతున్న కాలం, తరాలుగా కొందరు రిజర్వేషన్ల కోటా అనుభవిస్తూ , వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకున్నందున సరికొత్తగా క్రీమీలేయర్ పరిధిని నిర్వచించాల్సి ఉందని సూచించింది. ఇది అత్యంత ప్రధానమైన, కోటాను ప్రభావితం చేసే విషయం అయి ఉన్నందున దీనిపై ప్రధాన ప్రతిపక్షం వైఖరి ఏమిటీ? దీనిపై పార్లమెంట్‌లోనూ , బయట కాంగ్రెస్ ఎందుకు మౌనం పాటిస్తోందని బిఎస్‌పి నాయకురాలు నిలదీశారు. పలు కారణాలతో రాజ్యాంగ నిర్దేశిత రిజర్వేషన్ల అమలు అచేతనం అయింది. దీనిని తిరిగి చేతనం, సమర్థవంతం చేయాల్సి ఉంది. అందుకే అన్ని విషయాలను విశ్లేషించేందుకు స్పెషల్ పార్లమెంట్ సమావేశం ఏర్పాటు కావల్సిందే అని ఆమె సూచించారు. లక్నోలో మాయావతి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది, కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. ఇరుశిబిరాల్లో పలు పార్టీలు మిత్రపక్షాలుగా ఉన్నాయి. మరి అత్యంత కీలకమైన విషయంపై , ప్రత్యేకించి క్రీమీలేయర్ ప్రస్తావనపై అన్ని పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాల్సి ఉందని మాయావతి తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రాలు యధేచ్ఛగా కోటాలను ఖరారు చేస్తే, ఉపవర్గీకరణ అంశం పక్కకు పోయి, రిజర్వేషన్లకు విఘాతం ఏర్పడుతుందని మాయావతి తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. కేంద్రంలో, పలు రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలు ఉన్నాయి, ఎస్‌పి, ఆప్ వంటి శక్తివంతమైన పార్టీలు కూడా క్రీమీలేయర్ విషయం, కోటా విషయం గురించి ఎందుకు మాట్లాడటం లేదని మాయావతి ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు అంతర్గతంగా కోటా విషయంలో అనుసరిస్తూ వస్తున్న వ్యూహాత్మక వైఖరి పట్ల దేశంలోని బడుగు ఎస్‌సి, ఎస్‌టి ఇతరత్రా దళిత వర్గాలు అప్రమత్తంగా ఉండాలని మాయావతి హెచ్చరించారు. అన్ని పార్టీలకు ఓ దాగుడుమూతల వైఖరి ఉన్నట్లు స్పష్టం అవుతోందని, వీరి నిజస్వరూపాలు వెలుగులోకి రావల్సి ఉందన్నారు.

రాజ్యాంగం , రిజర్వేషన్ల రక్షణ అన్నావ్ కదా రాహుల్‌రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణ పేరిట ఈసారి లోక్‌సభ ఎన్నికలలో కొన్ని పార్టీలు తమ సీట్ల సంఖ్య పెంచుకున్నాయని, రిజర్వేషన్లను రక్షిస్తామని, రాజ్యాంగాన్ని దెబ్బతీయబోనివ్వమని ఓ పార్టీ కీలక నేత పదేపదే చేతిలో పుస్తకంతో ముందుకు సాగారని మాయావతి పరోక్షంగా రాహుల్‌ను విమర్శించారు.

# మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

## అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి ఆగస్టు 10: మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజులపర్యటనలో భాగంగా ఆగస్టు 11వరకు అక్కడే ఉండనున్న ఆయన.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరిలో జైశంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే.భేటీకి సంబంధించి 'ఎక్స్'లో స్పందించిన జైశంకర్.. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన.. భారత ప్రధాని మోదీ తరపున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్-మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం ముయిజ్జు మాట్లాడుతూ.. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని.. మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.

# తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతం

## వచ్చే శుక్రవారం కోసం భారీగా ఏర్పాట్లు



తిరుపతి,ఆంధ్ర ప్రగతి ఆగస్టు 10: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీవ్రతం నిర్వహణకు టీటీడీ ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 16 న శు క్రవారం వరలక్ష్మి వ్రతం వైభవంగా జరపనుంది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. వరలక్ష్మి వ్రతం రోజు తెల్లవారుజామున మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించనున్న అర్చకులు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయంలోని ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా జరపనున్నారు. ఈమేరకు వ్రతం నిర్వహణ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక వడ టిటిడి అందజేయనుంది.

వరలక్ష్మి వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ఆర్జితసేవలైన అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, కుంకుమార్చన, వేదాశీర్వచనం, బ్రేక్ దర్శనం, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. మహామంగళ దేవత గా లక్ష్మి అవతారమై వెలసిన అలమేలు మంగమ్మ తిరుచానూరు ఆలయంలో జగత్కల్యాణం కోసం అవతరించిందని భావించే భక్తులు వరలక్ష్మి వ్రతంలో పాల్గొంటే విశేష ఫలాలు చేకూరుతాయని నమ్మకం.